# 4 Drug Peddlers Held : Seized 15 Grams MDMA, 2 Kgs Ganja

**(Capital Information)**

**Hyderabad**, Feb 25 : On credible information, the sleuths of Special Operations Team, LB Nagar Zone along with LB Nagar Police apprehended 4 accused persons for peddling of MDMA & Ganja and seized 15 Grams of MDMA, 2 Kgs of Ganja, Net Cash Rs. 4,040/-, 1 Car, 5 Mobile Phones from their possession.

The accused Jakka Sunil is resident of Yadav Nagar, Saroor Nagar. He is earlier involved in Ganja peddling case in the limits of S. Kota police station of Andhra Pradesh State. Jakka Sunil used to go to Vizag of Andhra Pradesh for transporting of Ganja. About three days back he went to Araku, Vigaz and purchased 2 KGs Ganja from a supplier Sathru and reached LB Nagar on 25-02-2023 early morning hours and met with his friend Shaik Noman. He used to purchase the Ganja @ 2 to 4 thousand and sell it a 15 to 20 thousand for to the needy customers in loose packets.

Shiak Noman R/o. Chinthalkunata, LB Nagar and friend of Jakka Sunil the both were addicted to Ganja/MDMA. Meanwhile the accused persons Md. Arif Khan @ Khan Sahab, Mohd Jaber Quadri @ Shazada @ Saber Quadri and Mirza Ismail Ali are friends of Shaik Noman came to LB Nagar X roads for MDMA.



On 25-02-2023 in the morning hours Jakka Sunil and Shaik Noman came to LB Nagar X Road and met with the accused Md. Arif Khan @ Khan Sahab, Mohd Jaber Quadri @ Shazada @ Saber Quadri and Mirza Ismail Ali who are friends of Shaik Noman came in Mahindra Verito car br. No. AP-28-TV-2974 and purchased MDMA & Ganja from Jakka Sunil and Shaik Noman by sitting in the car, while the things stood Shaik Noman left the car by saying he will be in few minutes. Meantime SOT LB Nagar Team along with LB Nagarpolice apprehended (04) the accused and seized incriminating material from their possession.






In recent times we have seen several youth / students are addicted to Ganja/Drugs, engaged in crime and other anti-social activities. Several families have become victims of this menace. It is an ardent request from Rachakonda Police to the youth/students not to fall prey to drugs and request the parents to keep a watch on the activities of their children and feel free to approach police or pass information to Police to curtail such anti-social activities and strive for Drug free city.

The above arrests were made under the supervision of D.S Chauhan, IPS., Commissioner of Police, Rachakonda Police Commissionerate, under the guidance of K. Muralidhar, Dy. Commissioner of Police, Special Operations Team, Rachakonda, D. Venkanna Naik, Asst. Commissioner of Police, SOT, by A. Sudhakar, Inspector of Police, SOT, LB Nagar Zone, B. Anji Reddy, Inspector of Police, LB Nagar police station, SI Prathap Reddy SOT PB Nagar and Team with Police LB Nagar Zone.

Telangana Today

HYDERABAD

# Four drug peddlers held

The Rachakonda Special Operations Team (L B Nagar) caught four persons who were allegedly selling MDMA drug and seized 15 grams of MDMA and two kilograms of ganja from them. On specific information, the police caught four of them while one man managed to give police a slip and excaped. Efforts are on to nab the absconding persons who are involved in the case.

26/02/2023 Hyderabad Pg 03

# భారీగా పట్టుబడ్డ డ్రగ్ మరియు గంజాయి




**రాచకొండ.విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్.బి నగర్ జోన్‌లోని స్పెషల్ ఆపరేషన్స్ టీమ్,ఎల్.బి నగర్ పోలీసులు**

హైదరాబాదు ఎల్‌బినగర్ ఫిబ్రవరి 25 అన్వేషం (04) డ్రగ్ పెడ్లర్లు పట్టుబడ్డారు స్వాధీనం చేసుకున్న (15)గ్రామ్స్ ఎండియం ఎ, (02) కేజీఎస్ గంజాయి మరియు ఒక కార్ఫ్ వారి స్వాధీనంలో ఉన్నాయి,ఎల్ బి.నగర్ జోన్‌తో పాటు ఎల్. బి. నగర్ పోలీస్, రాచకొండ.విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్‌బీ నగర్ జోన్‌లోని స్పెషల్ ఆపరేషన్స్ టీమ్, ఎల్‌బీ నగర్ పోలీసులతో కలిసి ఎం.డి.ఎం.ఎ మరియు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితులను (04) పట్టుకుని (15) గ్రాముల ఎండిఎంఎ, (2) కిలోల గంజాయి, నికర నగదు రూ. 4,040/-, (01) కారు, (05) వారి వద్ద నుండి మొబైల్ ఫోన్లు.నిందితుల వివరాలు:నిందితుడు జక్కా సునీల్ యాదవ్ నగర్, సరూర్ నగర్ నివాసి. ఇతను గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎస్.కోట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వ్యాపారం చేస్తున్నాడు. జక్కా సునీల్ గంజాయి రవాణా కోసం ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌కు వెళ్లేవాడు. మూడు రోజుల క్రితం అతను అరకు, విగాజ్‌కి వెళ్లి, సత్రు అనే సరఫరాదారు నుండి (02) కేజీల గంజాయిని కొనుగోలు చేసి, 25-02-2023 తెల్లవారుజామున ఎల్‌బి నగర్‌కు చేరుకుని, తన స్నేహితుడు షేక్ నోమన్‌ను కలిశాడు. అతను గంజాయిని 2 నుండి కొనుగోలు చేసేవాడు. 4 వేలు మరియు 15 నుండి 20 వేల వరకు అవసరమైన వినియోగదారులకు వదులుగా ప్యాకెట్లలో విక్రయిస్తారు. షియాక్ నోమన్ నివాసం. చింతల్ కునాట, ఎల్.బీ నగర్ మరియు జక్కా సునీల్ స్నేహితుడు ఇద్దరూ గంజాయి/ఎండీఎంఏకు బానిసలు. ఇంతలో నిందితులు ఎండి. ఆరిఫ్ ఖాన్ ఖాన్ సాహాబ్, మొహమ్మద్ జబర్ క్వాద్రీ షాజాదా సాబెర్ క్వాద్రియాండ్ మీర్జా ఇస్మాయిల్ అలీ (ఎండిఎంఏ కోసం ఎల్ బి.నగర్ ఎక్స్ రోడ్స్‌కు వచ్చిన షేక్ నోమాన్ స్నేహితులు.25-02-2023న తెల్లవారుజామున జక్కా సునీల్, షేక్ నోమన్ ఎల్‌బీ నగర్ ఎక్స్ రోడ్‌కు వచ్చి నిందితులు ఎండీ ఆరిఫ్ ఖాన్ ఖాన్ సాహాబ్, మహ్మద్ జాబర్ క్వాద్రీ షాజాదా సాబెర్ క్వాద్రియాండ్ మీర్జా ఇస్మాయిల్ అలీ, షేక్ స్నేహితులు. మహీంద్రా వెరిటో కారులో నోమన్ వచ్చాడు. నెం. ఏపీ-28- టీవీ-2974 మరియు కారులో కూర్చొని జక్కా సునీల్ మరియు షేక్ నోమన్ నుండి (ఎండిఎంఏ ) మరియు గంజాను కొనుగోలు చేసాడు, అయితే షేక్ నోమన్ కొన్ని నిమిషాల్లో వస్తానని చెప్పి కారు నుండి వెళ్లిపోయాడు. ఇంతలో (ఎస్ఓటి) ఎల్.బినగర్‌బృందం, ఎల్.బి నగర్ పోలీసులతో కలిసి నిందితులను (04) పట్టుకున్నారు మరియు వారి వద్ద నుండి నేరారోపణ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.సాధారణ ప్రజలకు విజ్ఞప్తి:- ఇటీవలి కాలంలో అనేక మంది యువత/విద్యార్థులు గంజాయి/డ్రగ్స్‌కు బానిసలు కావడం, నేరాలు మరియు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో నిమగ్నమై ఉండడం మనం చూశాం. ఈ విపత్తుకు అనేక కుటుంబాలు బలి అయ్యాయి. యువత/విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడవద్దని రాచకొండ పోలీసుల నుండి మనస్ఫూర్తిగా కోరుతున్న అభ్యర్థన మరియు తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని మరియు సంకోచించకండి.

# ఎన్నిసార్లు అరెస్టయినా బుద్ధి మారలే..

**డ్రగ్స్‌కు బానిసలైన నలుగురు నిందితులు**

- మూడు కమిషనరేట్లలో పదుల సంఖ్యలో కేసులు
- తాజాగా మరోసారి అరెస్టు చేసిన ఎల్బీనగర్ పోలీసులు
- 15 గ్రాముల ఎండీఎంఏ, 2 కిలోల గంజాయి స్వాధీనం

**సాక్షి, సిటీబ్యూరో:** ఒకటి కాదు.. రెండు కాదు.. పదులసార్లు పోలీసులకు చిక్కి, జైలు ఊచలు లెక్క పెట్టినా వీరి బుద్ధి మారలేదు. మాదకద్రవ్యాలకు బానిసలైన నలుగురు పాత నేరస్తులు మళ్లీ ఖాకీలకు చిక్కారు. ఎల్బీనగర్‌లో గంజాయి, ఎండీఎంఏ కొనుగోలు చేస్తుండగా ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకున్నారు. వీరి నుంచి రూ.4,040 నగదుతో పాటు 15 గ్రాముల ఎండీఎంఏ, 2 కిలోల గంజాయి, కారు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

◆ సరూర్‌నగర్‌కు చెందిన జక్కా సునీల్, వనస్థలిపురానికి చెందిన షేక్ నోమాన్ ఇద్దరు స్నేహితులు. డ్రగ్స్‌కు బానిసలైన ఇరువురు సేవించడంతో పాటు విక్రయిస్తుంటారు కూడా. ఈ క్రమంలో నోమాన్ స్నేహితులైన సంతోష్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఆరీఫ్ ఖాన్ అలియాస్ ఖాన్ సాబ్, పహాడీషరీఫ్‌కు చెందిన మహ్మద్ జాబీర్ ఖాద్రీ అలియాస్ షాజాదా, సంతోష్‌నగర్‌కు చెందిన మీర్జా ఇస్మాయిల్ అలీబేగ్‌లకు కూడా డ్రగ్స్ అలవాటైంది. వీరిపై ఏపీతో పాటు రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్లలోని పలు ఠాణాల్లో పదుల సంఖ్యలో ఎన్‌డీపీఎస్, హత్య కేసులు ఉన్నాయి.



◆ ఈక్రమంలో మూడు రోజుల క్రితం అరకు ప్రాంతానికి వెళ్లిన సునీల్.. స్థానికంగా గంజాయి సరఫరా చేసే శత్రు అనే వ్యక్తి నుంచి 2 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, ఎల్బీనగర్ ప్రాంతానికి చేరుకున్నాడు. ఇక్కడ స్నేహితుడు నోమాన్‌ను కలిశాడు. సునీల్ నుంచి రూ.4–5 వేలకు గంజాయి కొని వాటిని చిన్న ప్యాకెట్లుగా చేసి ఒక్కోటి సైజును బట్టి రూ.500 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటాడు.

◆ ఈక్రమంలో కారులో సునీల్, నోమాన్‌లు శనివారం ఉదయం ఎల్బీనగర్ క్రాస్‌రోడ్‌కు అప్పటికే ఆరిఫ్ ఖాన్, జాబీర్ ఖాద్రీ, మీర్జాలు ఎదురుచూస్తున్నారు. కారు రాగానే వెనకాల ఎక్కిన ముగ్గురు నోమాన్, సునీల్ నుంచి గంజాయి, ఎండీఎంఏలను కొనుగోలు చేశారు. అకస్మాత్తుగా నోమాన్ కారు దిగి ఇప్పుడే వస్తానని చెప్పి అక్కడ్నుంచి వెళ్లిపోయాడు. అప్పుడే ఎల్బీనగర్ ఎస్‌ఓటీ, ఎల్బీనగర్ పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి కారులో ఉన్న నలుగురు నిందితులను పట్టుకున్నారు. నోమాన్, శత్రు పరారీలో ఉన్నారు.

# FOUR PEDDLERS HELD, GANJA, CHARAS SEIZED

DC CORRESPONDENT
HYDERABAD, FEB. 25

In separate incidents, police arrested four ganja and charas peddlers and seized contraband weighing 210 kilograms worth ₹63 lakh. In the first instance, the SOT police intercepted a Maharashtra registered auto trolley (MH03-DV-0569) at Reddybavi village in Choutuppal and arrested Shaik Mohammad Ibnaan, Rukmuddin Abdul Razak Shaikh alias Irfan and Ahmed Mohammed Ishaq Merchant and recovered 200 kg ganga in packets. In a separate case, SOT Malkajgiri and Keesara police arrested Barik Jagannath from his house and seized 10 kg ganja worth ₹3 lakh.

Meanwhile, The Special Operation Team and the LB Nagar police intercepted a car, arrested four drug peddlers and seized 15 grams of MDMA and two kilograms of ganja.

Police also seized ₹4,040 and a from Jakka Sunil Md Arif Khan alias Khan Sahab, Mohd Jaber Quadri alias Shazada and Mirza Ismail Ali Baig. Two others, Shaik Noman and Sathru, are at large.

- **SOT MALKAJGIRI** and Keesara police arrested Barik Jagannath from his house and seized 10 kg ganja.

# నలుగురు గంజాయి వ్యాపారుల అరెస్టు

**నాగోలు:** గంజాయి, మాదకద్రవ్యాల వ్యాపారం చేస్తున్న నలుగురిని ఎల్బీనగర్ ఎస్ వోటీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు  అరెస్టు చేశారు. శనివారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీపీ డీఎస్ చౌహాన్  వివరాలు వెల్లడిం చారు. సరూర్‌నగర్‌లోని యాదవ్‌నగర్‌లో నివసించే జక్కా సునీల్(28) గతంలో గంజాయి విక్రయిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్ కోట రాజా పరిధిలో అరెస్టయ్యాడు. మూడ్రోజుల క్రితం వైజాగ్ సమీపంలోని అరకు ప్రాంతానికి వెళ్లి సత్రు అనే అక్కడి స్థానికుడి వద్ద రెండు కిలోల గంజాయిని కొన్నాడు. శనివారం తెల్లవారుజామున బస్సులో ఎల్బీనగర్ చౌరస్తా చేరుకున్నాడు. అక్కడ  చింతలకుంట జహంగీర్‌నగర్‌కు చెందిన షేక్ నోమన్(25) కలి శాడు. ఇరువురూ గంజాయికి అలవాటుపడి దాన్నే వ్యాపారంగా మలచుకున్నారు. రూ.2 వేల నుంచి రూ.4వేలకు కిలో కొని.. రూ.15-20వేలకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. నోమన్ ఇచ్చిన సమాచారంతో సంతోష్‌నగర్‌కు చెందిన అతడి స్నేహితుడు మహ్మద్ ఆరి ఫ్‌ఖాన్(28) తన స్నేహితులైన మీర్జా ఇస్మాయిల్ అలీబేగ్(24), సంతోష్‌నగర్‌కు చెందిన మహ్మద్ జాబేర్ ఖాద్రి(24)ని వెంటబెట్టుకుని  కారులో అక్కడికి వచ్చాడు. సునీల్, నోమ న్‌ల వద్ద గంజాయిని కొనుగోలు చేశారు. అదే సమయంలో వీరిద్దరిపై నిఘా ఉంచిన పోలీసులు కారులో కూర్చున్న సునీల్, ఆరిఫ్‌ఖాన్, అలీబేగ్, జాబేర్  ఖాద్రిలను అరెస్టుచే శారు. నోమన్ తప్పించుకున్నాడు. వారి వద్ద రెండు కిలోల గంజాయి, 15గ్రాముల ఎండీ ఎంఏ మాదకద్రవ్యం  స్వాధీనం చేసుకున్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ)/ మన్సూరాబాద్ : గంజాయి, ఎండీఎంఏ తదితర మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... సరూర్‌నగర్‌కు చెందిన జక్క సునీల్ విశాఖపట్నం అరకులో సాత్రు అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేశాడు. తరువాత అతడి స్నేహితుడైన షేక్ నోమన్‌కు విక్రయించాడు. సునీల్ నుంచి రూ.2వేలకు కొనుగోలు చేసిన గంజాయిని షేక్ నోమన్ కస్టమర్లకు అధిక ధరకు విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో నోమన్ స్నేహితులైన మహ్మద్ ఆరిఫ్‌ఖాన్, మిర్జా ఇస్మాయిల్ అలీబేగ్, మహ్మద్ జబేర్ ఖాద్రి ఎల్బీనగర్‌కు చేరుకొని సునీల్, నోమన్‌ల నుంచి ఎండీఎంఏ, గంజాయిని కొనుగోలు చేశారు. పక్కా సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి 15గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌తో పాటు 2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును స్థానిక పోలీసులకు అప్పగించారు.

# ఏజెన్సీ ఏరియా టు హైదరాబాద్



**యథేచ్ఛగా గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా**

**ఆరుగురు ముఠా సభ్యుల్లో నలుగురు నిందితుల అరెస్టు**

**15 గ్రాముల ఎండీఎంఏ, రెండుకిలోల గంజాయి స్వాధీనం**

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

గుట్టుచప్పుడు కాకుండా ఏజెన్సీ ఏరియా నుంచి హైదరాబాద్‌కు గంజాయి, డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఆరుగురు ముఠా సభ్యుల్లో నలుగురు నిందితులను ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ, సివిల్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి అరెస్టు చేశారు. నిందితుల నుంచి 15 గ్రాముల ఎండీఎంఏ, రెండుకిలోల గంజాయి, కారుతోపాటు రూ.4,040 నగదును స్వాధీనం చేసుకున్నారు. శనివారం నేరెడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ డీఎస్ చౌహాన్ నిందితుల వివరాలను వెల్లడించారు. సరూర్‌నగర్‌కు చెందిన జక్కా సునీల్ సంతోష్‌నగర్‌కు చెందిన ఆరిఫ్ ఖాన్, పహాడిషరీఫ్‌కు చెందిన మహ్మద్ జాబర్ క్వాడి, సంతోష్‌నగర్‌కు చెందిన మీర్జా ఇస్మాయిల్ అలీ బేగ్, వనస్థలిపురంకు చెందిన షేక్ నోమాన్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శత్రు ఒక ముఠాగా ఏర్పడ్డారు. జక్కా సునీల్ ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్, అరకులో రూ.2, రూ.4వేలకు కిలో చొప్పున కొనుగోలు చేస్తున్న షేక్ నోమాకు, శత్రుకు పంపిస్తున్నాడు. వారు నగరంలో రూ.15 వేల నుంచి రూ.20వేలకు కిలో గంజాయి చొప్పున మిగితా ముఠా సభ్యులకు, కావాల్సిన వారికి సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్‌వోటీ, సివిల్ పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. విచారణలో ఈ ముఠా సభ్యులు పాత నేరస్తులుగా తేలిందని, గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని సీపీ తెలిపారు. పరారీలో ఉన్న షేక్ నోమాన్, శత్రుల కోసం గాలిస్తున్నామని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీ కే.మురళీధర్, ఏసీపీ డీ.వెంకన్న నాయక్, ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ ఏ.సుధాకర్, ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి, ఎస్ఐ ప్రతాప్ పాల్గొన్నారు.